సాక్షి
చిత్తూరు
ఆదివారం । 13 । ఏప్రిల్ । 2025



పోటెత్తిన కాణిపాకం

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. - 8లో



రఘురామా.. ఏమిటయ్యా ఇదీ!

పుత్తూరులో విద్యుత్ శాఖలో ఉద్యోగిగా ఉంటూ టీడీపీ సేవలో తరించడంపై ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. - 8లో



వేడుకగా పుష్పపల్లకి

చిత్తూరు పట్టణంలోని అగస్తీశ్వర స్వామి ఆలయంలో శనివారం వేడుకగా పుష్పపల్లకి నిర్వహించారు. - 8లో

ఫలితాల్లో చివరన చిత్తూరు

సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య గాడి తప్పింది. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆశించిన మేర ఫలితాలు రాలేదు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో సీఎం సొంత జిల్లా చిత్తూరు రాష్ట్రంలో అట్టడుగు స్థానానికి చేరుకోవడమే ఇందుకు నిదర్శనం. అయినప్పటికీ అధికారులు గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. మనదేం పోతుందిలే అనే నిర్లక్ష్య ధోరణితో ఇంటర్మీడియట్ అధికారులు, అధ్యాపకులు ఉండటం విమర్శలకు తావిస్తోంది. ఫలితంగా ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందక పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్టపోతున్నారు.

జిల్లా ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తున్న డీవీఈవో సయ్యద్ మౌలా



- గాడి తప్పిన ఇంటర్మీడియట్ విద్య
- ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో అట్టడుగు స్థానం
- సీఎం సొంత జిల్లా చిట్టచివరి స్థానం
- ప్రభుత్వ కళాశాలల్లో అధ్వాన్నంగా ఇంటర్ ఫలితాలు
- గుణపాఠాలు నేర్వని విద్యాధికారులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 32 మండలాల్లో 139 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలున్నాయి. ఈ కళాశాలల నుంచి ప్రస్తుత విద్యా సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 28,261 మంది పరీక్షలకు హాజరయ్యారు. గత ఐదు సంవత్సరాల్లో వైఎస్సార్‌సీపీ సర్కారు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాడు– నేడు పథకం అమలు చేసింది. ఆ పథకంలో కార్పొరేట్ కళాశాలలకు తలదన్నే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను అభివృద్ధి చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేలా గత సర్కారు చర్యలు చేపట్టింది. అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ కళాశాలలపై చిన్నచూపు చూస్తోంది. దీంతో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో చిత్తూరు జిల్లా రాష్ట్రంలో ఆఖరి స్థానంలో నిలిచింది.

డీలా పడ్డ సర్కారు కళాశాలలు

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాల్లో సర్కారు జూనియర్ కళాశాలలు డీలా పడ్డాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోనూ ప్రైవేట్ కళాశాలలతో పోల్చుకుంటే అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ ఫలితాల సాధనలో ఎందుకు పరుగులు పెట్టలేకపోతున్నారనే ప్రశ్నలు విద్యావేత్తల్లో తలెత్తుతున్నాయి. లోపం ఎక్కడుంది ? ఎందుకు విద్యార్థులు చదువులో రాణించలేకపోతున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంటర్మీడియట్ అధికారులు, కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

మేనేజ్‌మెంట్‌ల వారీగా ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఇలా..

మేనేజ్‌మెంట్	పరీక్షలకు హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు	ఫెయిల్ అయిన విద్యార్థులు
ప్రభుత్వ	2,160	1,514	646
ప్రైవేట్	8,321	6,175	2,146
హైస్కూల్ ప్లస్	288	185	103
మోడల్ స్కూల్స్	441	349	92
కేజీబీవీ	227	180	47
ఏపీ రెసిడెన్షియల్స్	325	271	54
మొత్తం	11,762	8,674	3,088

మేనేజ్‌మెంట్‌ల వారీగా ప్రథమ సంవత్సరం ఫలితాలు ఇలా..

మేనేజ్‌మెంట్	పరీక్షలకు హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు	ఫెయిల్ అయిన విద్యార్థులు
ప్రభుత్వ	2,481	1,172	1,309
ప్రైవేట్	9,362	5,189	4,173
హైస్కూల్ ప్లస్	361	140	221
మోడల్ స్కూల్స్	511	312	199
కేజీబీవీ	176	133	43
ఏపీ రెసిడెన్షియల్స్	292	222	70
మొత్తం	13,183	7,168	6,015

జిల్లాలో ఫలితాలు ఇలా ...

జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం ఫలితాల్లో చిత్తూరు జిల్లా 54 శాతం ఫలితాలతో రాష్ట్రంలో చిట్టచివరి 26వ స్థానంలో నిలిచింది. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 74 శాతం ఫలితాలతో రాష్ట్రంలో 24వ స్థానంలో నిలిచింది.

మే 12వ తేదీ నుంచి సప్లిమెంటరీ

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఫెయిలైన వారు, ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకునే విద్యార్థులు పరీక్ష ఫీజును సంబంధిత కళాశాలల్లో ఈనెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు 22వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రీ వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ.1300, రీ కౌంటింగ్ ఒక్కో సబ్జెక్ట్ కు రూ.260 చెల్లించాల్సి ఉంటుంది. ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు ఆర్ట్స్ గ్రూపునకు రూ.1350, సైన్స్ గ్రూపునకు రూ.1600 చెల్లించాల్సి ఉంటుంది.

తొందరపాటు నిర్ణయాలొద్దు



విద్యార్థులు క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 74 శాతం ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 47 శాతం, ద్వితీయ సంవత్సరంలో 70 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు, ఇంప్రూవ్‌మెంట్ కు సంబంధిత కళాశాలల్లో ఫీజు చెల్లించి మే 12 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు హాజరుకావచ్చు. – సయ్యద్ మౌలా, జిల్లా ఇంటర్మీడియట్ డీవీఈవో

ఒకేషనల్‌లో కాస్త నయం

జిల్లాలో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జనరల్ కంటే ఒకేషనల్ లోనే మెరుగైన ఫలితాలు నమోదయ్యాయి. జిల్లాలో మొదటి సంవత్సరం ఒకేషనల్ పరీక్షల్లో 47 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా రాష్ట్రంలో చిత్తూరు జిల్లా 13వ స్థానంలో నిలిచింది. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా రాష్ట్రంలో చిత్తూరు జిల్లా 12వ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ కోర్సులో ప్రథమ సంవత్సరంలో 1589 మందికి గాను 1244 మంది, ద్వితీయ సంవత్సరంలో 1727 మందికి 1164 మంది ఉత్తీర్ణత సాధించారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీ పీఏసీ మెంబర్లుగా నారాయణస్వామి, రోజా



నారాయణస్వామి



ఆర్కే రోజా

తిరుపతి మంగళం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ 'పొలిటికల్ అడ్వైజర్ కమిటీ'ని పూర్తి స్థాయిలో పునర్ వ్యవస్థీకరించి పీఏసీ మెంబర్లను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. ఈ మేరకు పీఏసీ మెంబర్లుగా మాజీ డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి, మాజీ మంత్రి ఆర్‌కే రోజాను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులను జారీచేసింది.

రేపు అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు



సుమిత్ కుమార్ గాంధీ, కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 14వ తేదీన డాక్టర్.బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు దర్గా సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళుల ర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అ క్కడ నుంచి అంబేడ్కర్ చిత్రపటంతో మెసానికల్ మైదానం వద్ద ఉన్న అంబేడ్కర్ భవనానికి ర్యాలీ నిర్వహిస్తారన్నారు. ఈ వేడుకలకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మి కులు, విద్యార్థులు హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా రవి



ఆర్.క్రిష్ణయ్య నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న పూసల రవి

పలమనేరు : పట్టణానికి చెందిన బీసీ నేత పూసల రవి జాతీయ బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ మేరకు హైదరాబాదు బీసీ భవన్‌లో శనివారం జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. క్రిష్ణయ్య నుంచి నియామక పత్రాన్ని అందుకున్నట్లు చెప్పారు. ఈ పదవి రాకతో మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

సగం కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిల్

చిత్తూరు కార్పొరేషన్ : రెండో శనివారం ప్రభుత్వ సెలవురోజు అయినప్పటికీ జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను తెరిచారు. కానీ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో క్షేత్ర స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగలేదు. జిల్లాలో మొత్తం 8 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. అందులో సగం కార్యాలయాల్లో బోణి కూడా అవ్వలేదు. ఉదయం నుంచి ఉద్యోగులు వేచి ఉన్నా ఎవరు కార్యాలయం వైపు రాలేదు. జిల్లాలో మొత్తం 43 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి. అత్యధికంగా పలమనేరులో 21 డాక్యుమెంట్ల ద్వారా రూ.4.06 లక్షలు, పుంగనూరులో 12 డాక్యుమెంట్ల నుంచి రూ.3.15 లక్షలు, చిత్తూరు అర్బన్‌లో ఎనిమిదింటికి రూ. 1.59 లక్షలు, బంగారుపాళ్యం రెండింటికి రూ.7850 ఆదాయం వచ్చింది. కాగా చిత్తూరు రూరల్స్, కుప్పం, కార్వేటినగరం, నగరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒక రిజిస్ట్రేషన్ కూడా జరగలేదు.

వేణుగోపాలుడిగా కోదండరాముడు



కాణిపాకం: వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిత్తూరు నగరంలో వెలసిన శ్రీకోదండరామ స్వామి ఆలయంలోని స్వామి వారు శనివారం వేణుగోపాలుడిగా అభయమిచ్చారు. మూలవర్లకు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఉదయం ఉత్సవమూర్తిని సుందరమయంగా అలంకరించారు. ఉత్సవంలో భాగంగా స్వామి వారు వేణుగోపాలుడిగా దర్శనమిచ్చారు. నగరవీధుల్లో ఊరేగారు. రాత్రి అశ్వ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తులు భక్తిప్రపత్తులతో తరించారు.

దోపిడీ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

చిత్తూర్ అర్బన్ : చిత్తూరు నగరంలో గత నెల జరిగిన దోపిడీ కేసులో ప్రధాన నిందితుడు సుబ్రహ్మణ్యంరెడ్డిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. గాంధీ రోడ్డు కూడలిలో ఉన్న ఫ్యాన్సీ స్టోర్లో గత నెల 12న ఏడుగురు నిందితుల ముఠా దోపిడీకి ప్రయత్నించి విఫలమైన విషయం తెలిసిందే. వీళ్లను పట్టుకోవడానికి చిత్తూరులోని పదుల సంఖ్యలో పోలీసులు.. ఆక్టోపస్ బలగాలు రావడం అప్పట్లో సంచలనంగా నిలిచింది. కాగా ఈ కేసులో ఆరుగురు నిందితులను గతనెల అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడిగా ఉన్న సుబ్రహ్మణ్యంరెడ్డికి కాళ్లు విరగడంతో అతడిని నెల రోజులుగా ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందించారు. తాజాగా సుబ్రహ్మణ్యంరెడ్డి కోలుకోవడంతో అరెస్టు చేసి, న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించారు.

సమన్వయంతో నగరాభివృద్ధి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తాండవమూర్తి

చిత్తూరు కలెక్టరేట్ : అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో నగర అభివృద్ధికి చర్యలు చేపట్టేలా కృషి చేస్తున్నామని చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు తాండవమూర్తి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పెన్షనర్స్ భవనంలో సమావేశం నిర్వహించారు. నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలను గుర్తించేందుకు తమ సంఘం చర్యలు చేపడుతోందన్నారు. నగరంలోని ముఖ్య కూడళ్లలో మూత్రశాలల నిర్మాణానికి స్థలాలను గుర్తించి కమిషనర్‌కు పంపినట్లు తెలిపారు. సొసైటీ జిల్లా కార్యదర్శిగా పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల ప్రొఫెసర్ గోపీనాయక్, ఉపాధ్యక్షుడిగా రిటైర్డ్ ఎస్సై మురళిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సత్య, చంద్రబాబు, కేశవరెడ్డి, శ్రీనివాసబాబు, చంద్ర, నాగేంద్ర, శాంత పాల్గొన్నారు.

రేపు ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈనెల 14న రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 14వ తేదీన డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ జయంతి ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే ఆలయాల నిర్మాణం



శ్రీకృష్ణుని ఆలయ వేడుకల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

కార్వేటినగరం : వైఎస్సార్‌సీపీ హయాంలోనే రాష్ట్రంలో అత్యధికంగా ఆలయాల నిర్మాణం చేపట్టారని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని టీటీ కండ్రిగ గ్రామంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన శ్రీకృష్ణుని ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి.. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోనూ ఆలయాల నిర్మాణం చేపట్టిన ఘనత వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. 2014 ఎన్నికల అనంతరం అనేక ఆలయాలను కూల్చి వేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. డిప్యూటీ సీఎంగా నియోజకవర్గంలో సుమారు 84 ఆలయాల నిర్మాణం చేపట్టానన్నారు. వీటితో పాటు వరద వేంకటేశ్వరస్వామి ఆలయం, కలిగిరి వేంకటేశ్వరస్వామి పురాతన ఆలయాలను టీటీడీలో విలీనం చేయించానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా ఒక్క ఆలయ నిర్మాణం చేపట్టిన పాపాన పోలేదని విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్వేశ్వర్, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, జిల్లా రైతు విభాగం కార్యదర్శి చందురాజు, మాజీ సర్పంచ్ ధర్మయ్య, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి పలువురు పాల్గొన్నారు.





క్లుప్తంగా

కుక్కలదాడిలో లేగ దూడ మృతి



మృతి చెందిన దూడ

పులిచెర్ల(కల్లూరు) : మండలంలోని ముల్లంగి వారిపల్లెలో కుక్కల దాడికి లేగ దూడ మృతి చెందింది. కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని కుక్కల బెడద లేకుండా చూడాలని కోరుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

తవణంపల్లె : మండలంలోని కాణిపాకం రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందినట్లు తవణంపల్లె ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ...ఈనెల 10వ తేదీన మండలంలోని సరకల్లు హరిజనవాడకు చెందిన ఎ.కాశయ్య(64) కాణిపాకం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కాణిపాకం రోడ్డులోని సీడీఎం కల్యాణ మండపం వద్ద గుర్తు తెలియని (నంబరు ప్లేటు లేని వాహనం) ద్విచక్ర వాహనం ఢీకొనడంతో బలమైన గాయాలయ్యాయి. 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా శనివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతి చెందిన షణ్ముగం

శ్రీరంగరాజపురం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట సీఎస్ఐ స్కూల్ వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు పట్టణం కట్టమించిలోని వినాయకగుడి వీధిలో షణ్ముగం (44) నివాసం ఉండేవారు. భార్య నాగవేణి తన పుట్టిల్లు అయిన ఒడ్డుపల్లెకు వెళ్లింది. దీంతో షణ్ముగం శుక్రవారం రాత్రి చిత్తూరు నుంచి ద్విచక్ర వాహనంలో అత్తగారింటికి వస్తుండగా 49 కొత్తపల్లిమిట్ట సీఎస్ఐ పాఠశాల వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడింది. తలకు తీవ్రగాయం కావడంతో స్థానికులు గుర్తించి 108 వాహనం ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి షణ్ముగం మృతి చెందినట్లు తెలిపారు. భార్య నాగవేణి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 70,462 మంది స్వామిని దర్శించుకున్నారు. 25,393 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.01 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన వారికి సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 12 గంటలు పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలైన్లోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. ముందుగా వెళితే లోనికి అనుమతించరని స్పష్టం చేసింది.

కాణిపాకం అగరంపల్లి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు



పుంగనూరులో ర్యాలీ చేస్తున్న జర్నలిస్టులు



కలానికి సంకెళ్లా!

- 'సాక్షి'పై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆందోళనలు
- జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు
- పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కదంతొక్కిన పాత్రికేయులు

పుంగనూరు /నగరి / గంగాధర నెల్లూరు/ పూతలపట్టు: కూటమి ప్రభుత్వం పత్రికల గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతోంది. ఇందులో భాగంగా సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి, మరో ఆరుగురు పాత్రికేయులపై అక్రమ కేసులు నమోదు చేయడంపై జిల్లాలోని జర్నలిస్టు సంఘాలు మండి పడ్డాయి. అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలకు దిగారు. పుంగనూరు నియోజకవర్గంలో పాత్రికేయులు పీఎస్ఎస్ ప్రకాశ్, వసంతకుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, స్థానిక అధ్యక్షుడు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పుంగనూరులో భారీ ర్యాలీ నిర్వహించి అక్రమ కేసులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. పత్రికలపై కక్ష కట్టడం ప్రభుత్వానికి తగదని నగరిలో ఏపీడబ్ల్యూజే జిల్లా సహ కార్యదర్శి చంద్రమోహన్, కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు సుబ్రమణ్యం, ఆల్ ఇండియా జర్నలిస్టు ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వీటీ భాస్కర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నగరిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టి డీఎస్పీకి వినతి పత్రం అందజేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షుడు లోకనాథం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయప్రకాష్, జిల్లా ఈసీ మెంబర్ రమేష్, గంగాధర నెల్లూరు అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుమల, ఎంజీఆర్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అక్రమ కేసులు ఎత్తివేయాలని నిరసనకు దిగారు. పూతలపట్టు నియోజకవర్గం కాణిపాకం అగరంపల్లి వద్ద శనివారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్, తవనం పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జగన్నాథం, చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు బాలసుందరం,రాజేష్, పూతలపట్టు ప్రెస్ క్లబ్ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్లకార్డులతో నిరసన చేపట్టి అక్రమ కేసులకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.



గంగాధర నెల్లూరులో సీఐ శ్రీనివాసంతికి వినతి పత్రం అందిస్తున్న విలేకరులు



నగరిలో డీఎస్పీ సయ్యద్ అబ్దుల్ అజీజ్‌కు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టు సంఘం నేతలు

వేడుకగా పుష్పపల్లకి

కాణిపాకం: చిత్తూరు నగరంలోని శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి పుష్పపల్లకి సేవను వేడుకగా నిర్వహించారు. దీంతో ఆలయంలో పంగుణి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఉత్సవంలో భాగంగా స్వామివారికి ఉదయం అభిషేకం చేసి భక్తులకు దర్శన సేవలు కల్పించారు. రాత్రి పలు రకాల పుష్పాలు తెచ్చి పుష్ప సేవను ముస్తాబు చేశారు. ఉత్సవమూర్తిని పల్లకిలో ఆశీనులు చేసి పుష్ప పల్లకి సేవను ప్రారంభించారు. రాత్రి 9 గంటల సమయంలో ప్రారంభమైన సేవ అర్ధరాత్రి వరకు కొనసాగింది. భక్తులు అడుగడుగున స్వామి వారికి కర్పూర హారతులు పట్టారు.

సెలెస్టాలో మీనాక్షి సందడి

- ముగిసిన ఉత్సవం



విద్యార్థులతో డాన్స్ వేస్తున్న మీనాక్షి చౌదరి

కాణిపాకం : డింగ్..డింగ్..బావా అంటూ మీనాక్షి స్టెప్పులేసి కేక పుట్టించింది. చిత్తూరు నగరంలోని ఎస్వీ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారంతో సెలెస్టా 2కే 25 ఉత్సవం ఘనంగా ముగిసింది. తొలుత విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ ముగింపు ఉత్సవానికి మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదికపై నాజుగ్గా నాలుగు స్టెప్పులు వేసి సినిమా విశేషాలను పంచుకుంది. తర్వాత చిత్ర యూనిట్ వేదికపై సందడి చేసింది. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రావూరి వెంకట స్వామి, రావూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీధర్స్ ప్రభంజనం

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి శ్రీధర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో సి.ఉమామహేశ్వర్ 465, కె.నిత్యశ్రీకల్యాణి 464, వి.శ్రీకర్‌రెడ్డి 463, ఎస్.యామిని, కె.పనుష్య, పి.వాసవి, పి.మానస 462, సి.షామితారెడ్డి, పి.యశ్విత 460 మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపీసీ విభాగంలో సి.జ్యోష్ణ 433, వీఎస్ రక్షిత 426, ఎం.దివ్య 422, సి.ధన్యత, వి.ప్రియదర్శిని 419 మార్కులు సాధించినట్లు చెప్పారు. అలాగే సీనియర్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో బి.వన్షిక, మహమ్మద్ ఇమ్రాన్ 987, పి.నిఖిలేశ్వర్ 985, ఆర్.యుక్త 984, మహమ్మద్ తాలిబ్, డి.షోషిత 980 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు.



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో శ్రీధర్స్ జూనియర్ కళాశాల చైర్మన్ మద్దినేని శ్రీధర్

కారు బోల్తా.. 10 మందికి గాయాలు

దేవరపల్లి : అతి వేగంగా వెళుతున్న కారు 16వ నంబర్ జాతీయ రహదారిపై అదుపు తప్పి, పంట పొలాల్లో బోల్తా పడి, ఒకే కుటుంబానికి చెందిన 10 మంది గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం బందార్లపల్లికి చెందిన 10 మంది కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుని దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో శనివారం మధ్యాహ్నం 2.40 గంటల సమయానికి తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం వద్దకు చేరుకున్నారు. అక్కడ కారు ఒక్కసారిగా అదుపుతప్పి హైవే పై నుంచి పల్టీలు కొడుతూ పంట పొలాల్లో పడింది. ఈ ప్రమాదంలో కారులోని 10 మంది కుటుంబ సభ్యులు స్వల్పంగా గాయపడ్డారు. కారులోని వారిని స్థానికులు బయటకు తీసి, హైవే అంబులెన్స్‌లో గోపాలపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎటువంటి ప్రాణాపాయం లేదని పోలీసులు చెప్పారు. గాయపడిన వారిలో గౌరక్క (కోతుల లత), గౌరక్కగారి చిన్నమ్మాయి, కోతుల సోమశేఖర్, కోతుల యశ్వంత్, కోతుల చందన, భార్గవి, పవ్రేష్, లలిక, శిరీష, కారు డ్రైవర్ శ్రీకాంత్ ఉన్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు దేవరపల్లి ఎస్సై ఇ.సుబ్రహ్మణ్యం తెలిపారు.



పంట పొలంలో బోల్తా పడిన కారు



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

- ప్రమాదంలో ఒకరి మృతి , ఇద్దరికి గాయాలు

గంగాధర నెల్లూరు : కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి, ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన మండలంలోని తూగుండ్రం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల కథనం మేరకు పాత వెంకటాపురం గ్రామానికి చెందిన దొరస్వామి, భాస్కర్ బెంగళూరు నుంచి వచ్చిన నాగరాజు కారులో తూగుండ్రం గ్రామం వైపు బయలుదేరాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో కారు వచ్చేసరికి కుక్కల గుంపు ఒక్కసారిగా కారుకు అడ్డంగా రావడంతో ఆ వేగంలో కారును అదుపు చేయలేక రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు వేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న దొరస్వామి, నాగరాజుకు తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తి భాస్కర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కారు ప్రమాదాన్ని స్థానికులు గుర్తించి వెంటనే ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దొరస్వామి (65) శుక్రవారం సాయంత్రం మృతి చెందగా గాయపడిన వారిలో నాగరాజు పరిస్థితి విషమం కావడంతో తిరుపతి నారాయణ హాస్పిటల్‌కి తరలించారు. మృతుడు కుమారుడు మధు గంగాధర నెల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు . ఆ ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసంతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

పోటెత్తిన కాణిపాకం

కాణిపాకం : కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శనివారం భక్తజన సందడిగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు కిక్కిరిసింది. ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనంతో పాటు వీఐపీ దర్శన సేవలు రద్దీగా మారాయి. ఎండను లెక్క చేయకుండా గంటల కొద్ది బారులు తీరారు. దర్శనం కోసం 2 గంటల సమయం పట్టింది. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శన సేవలు కల్పించారు. శనివారం, పౌర్ణమి గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులు ఇలా కాణిపాకం దర్శనార్థం పోటెత్తారు.



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం

ఆశయాలు ప్రతి పల్లెకు తీసుకెళ్లాలి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఈనెల 14వ తేదీన వాడ వాడలా డా.బీఆర్. అంబేడ్కర్ జయంతిని పండుగలా జరుపుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ సంఘం తరఫున డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు 100 మందిని సత్కరించనున్నట్లు చెప్పారు. అంబేడ్కర్ ఆశయాలను ప్రతి పల్లెకు తీసుకెళ్లి అక్షరాభ్యాసాన్ని పెంచేందుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుల్మని, జిల్లా అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం

రఘురామా.. ఏమిటయ్యా ఇదీ !

- ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు
- చర్యలు చేపట్టని ఉన్నతాధికారులు

పుత్తూరు : పుత్తూరులో ఓ ప్రభుత్వ ఉద్యోగి తన విధులను పక్కకు పెట్టి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను భుజానకెత్తుకున్నాడు. అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాలు ఇలా ఉన్నాయి. పుత్తూరు పట్టణానికి చెందిన కె.రఘురామ్ కొంత కాలంగా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో జూనియర్ అకౌంట్ ఆఫీసర్ (జేఏఓ)గా పనిచేస్తున్నారు. అయితే ఆయన ఈనెల 1వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా అవతారం ఎత్తి, పుత్తూరు మున్సిపాలిటీ 10వ వార్డు గోవిందపాళెం గ్రామంలో పింఛన్లను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఫొటోలకు ఫోజులు ఇస్తున్నవి వైరల్ అవుతున్నాయి. ఇంతటితో ఆగకుండా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రభుత్వ భూమిని ఆక్రమించి పక్కా భవనాలు నిర్మించినట్లు ఆరోపణలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇలా ఇష్టానుసారం ప్రవర్తిస్తుంటే సంబంధిత శాఖాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్‌తో రఘురామ్

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ Inter Maths Supplementary & Improvement Online/ Offline Coaching. 14.04.2025, Duration 1 Month. Bhavani Nagar, Tirupati, 97899 57895.

ADMISSIONS

■ ప్రముఖ University & Colleges లో Management Seats కోసం AP / Tamilnadu / Telangana / Karnataka రాష్ట్రాలలో MBBS / BDS / BE / B.Tech /MBA/MCA/Nursing సీట్లు వివరాలు కోసం సంప్రదించండి : 94926 34356, 88973 78381.

Real Estate

■ స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్‌ప్లాట్స్ పేరూరు తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్,ఇల్లులు,విల్లాస్,అపార్ట్‌మెంట్స్,ల్యాండ్స్ తీసివ్వబడును&అమ్మించబడును.7997481827

■ ప్లాట్లు కొనబడును.నెల్లూరులోని ముత్తుకూరు రోడ్, కనుపర్తిపాడు, బుజబుజనెల్లూరు, మైపాడురోడ్ ఏరియాలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 93464 48054, 79812 48665.

PLOT FOR SALE

■ 6 లక్షలకే తిరుపతి IIT, IISER విద్యాసంస్థల ప్రక్కన ఫైనల్ అప్రూవ్డ్‌తో ప్లాట్లు, డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 9502774175, 7995992114.

RENT

■ PG For Working Women Rooms PK LAYOUT Near BUS Stand. Contact Cell: 9393620260

TOLET

■ శ్రీకాళహస్తి, శ్రీరామ్ నగర్ కాలనీ, Suzuki Showroom పైన 1st ఫ్లోర్ 1200Sft Commercial Purpose బాడుగకు ఇవ్వబడును. 9908837042, 9848158092.

WANTED

■ అద్దెకు ఇల్లు కావలెను. తిరుపతి నగరంలో (Air Bypass Road) పరిసర ప్రాంతాల్లో అన్ని వసతులతో గల అపార్ట్‌మెంట్ నందు 2BHK Flat Rent కు కావలెను.With Car Parking. 7674821457.

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ Big Business Opportunity. India's No.1 home automation smart switches manufacturing company is appointing District wise Distributors., franchise partners, all across Rayalaseema Region. 7993775414 9550301632 www.dveautomation.in

Wanted

■ తిరుపతిలో ఫీల్డ్ వర్కర్స్ మరియు డెలివరీ బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. TA, DA తో పాటు డైలీ పేమెంట్ (ఇది కన్సల్టెన్సీ కాదు), ✆ 98486 25575.

■ Wanted B.Sc Nursing and GNM Sisters, MBBS Duty Doctors for Reputed Hospital in Tirupati. ✆ 81790 63734, 90009 49468.

■ తిరుపతిలో మెడికల్ షాపు నందు పనిచేయుటకు 5 సం. అనుభవం మరియు ఫ్రెషర్స్ యువతి యువకులు కావలెను. ✆ 8328528372, 9059125981.

■ Sri Vigneshwara English MediumSchool, Mangalam, Tirupati, Wanted Teachers for UKG to 8th Class & Canvassing, PRO. Contact : 8317672121, 6305783051.

■ Wanted Sales Executives & GST Accountants for Kia Car's Tirupati. Email : hr@hoshikia.com, Contact Cell: 9100 77 3493.

■ కావలెను. కేర్ టేకర్స్ నర్సులు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే వుండి చూసుకొనుటకు అత్యధిక జీతం+ వ+భో. ఆంధ్ర హోమ్‌కేర్స్ VJA ✆ 91608 35559, 93473 80332

గమనిక

■ స్టాఫ్‌జాయినింగ్.(అవుట్‌సోర్సింగ్/కాంట్రాక్ట్‌జాబ్స్). Medical & Health డిపార్ట్‌మెంట్‌లో Staff Nurses, DEO, MLT, DMLT, Supervisors అటెండర్స్ జాబ్స్ కలవు. 82979 22999.

■ Required Collection Experienced Field Team Leaders & Collection Executives for Tirupathi & Chittore, Punganuru, Madhnapalle. Fixed Salary + Incentive + Travelling Allowance ✆ 81218 04781

■ కిసాన్ మిత్రలో NLM స్కీమ్ క్రింద రిలేషన్‌షిప్ మేనేజర్స్, DMలు కావలెను. జీతం: మేనేజర్స్‌కి 25 వేలు, DM లకి 35 వేలు. అర్హత: 10th to డిగ్రీ వరకు. సంప్ర।। 9392282701, 9000501816, 8341890291.

■ Wanted Male Class Room Incharges Qualification Any Degree, Age Limit: 25 to 45 years, Salary: 10000/- to 15000/- working Location: Master Minds College, Tirupati. Contact: 92487 33375

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు-40 వేలు, ఫ్రీరూమ్+భోజనం. Hyd. Ph: 9666253675

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను, పేషేంట్లను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీతం- 18k Ph: 9640648899, 9640528899

■ రాజ్ రిఫ్రిజిరేషన్స్,DR మహల్ రోడ్, తిరుపతి నందు పని చేయుటకు Tally నాలెడ్జి గల అకౌంటెంట్, గోడౌన్ ఇన్‌ఛార్జ్ కావలెను. సంప్రదించండి: 9866872833.

■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459.

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY

■ డా।। సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖగుండెవైద్యనిపుణులు,సంపూర్ణ గుండె చికిత్స,20ఇకో,చిన్నపిల్లలగుండెస్కానింగ్,ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టీ,వెంటిలేటర్ సదుపాయం,24గం।।ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. APSPDCL,గవర్నమెంట్‌ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలనీ,తిరుపతి.9490109100,0877-2258183

CHEST PHYSICIAN

■ డా।।గంటికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము,న్యూమోనియా,టి.బి,చూడబడును.సంప్ర:శ్రీసన్‌షైన్‌హాస్పిటల్,(రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి,8099937393, 8099937392.

■ డా।।ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర సేవలు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.ఆలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్.DBRరోడ్డు,1stరైట్‌క్రాస్,నారాయణ కాలేజీ వెనుక,TPT, 0877-2254208, 7416110259.

DIABETALOGIST

■ Best Diabetes Physician in Tirupati. Reva Diabetes Clinic, Dr.Rekha Kattula, MBBS, DFM (UK), F.Diab (M.Sc Diabetes, UK). Contact Cell: 6301632678.

DIAGNOSTIC CENTER

■ మెడిలైఫ్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్,లివర్,కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు,విటమిన్లు,రక్త,మూత్రపరీక్షలు,డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఇకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలదు. 9666138962.

EYE CARE CENTRE

■ డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph),డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో చూపుకొరకు అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మదురై),Bangalore,Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's కురీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-9P.M.

NEUROLOGIST

■ డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro)పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట,తిమ్మిర్లు,మెడ,నడుము,కండరాలునొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీసెంటర్, DBR హాస్పిటల్ వెనుక,కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970